మనసులో మాట
KANCHARLA
నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
శనివారం 18 ఏప్రిల్ 2026


# గిరిజన బిడ్డలకు సాయం రుణం తీర్చుకోలేనిది



## - సోమిరెడ్డి



- పీ4లో భాగంగా సీఎస్ఆర్ నిధులతో సహకరిస్తున్న ప్రతి కంపెనీకి రుణపడివుంటాం
- రూ.31.40 లక్షలతో సౌత్ ఇండియా కృష్ణ ఆయిల్ అండ్ ఫాట్స్ కంపెనీ ఎస్టీ కాలనీల్లోని అంగన్ వాడీ కేంద్రాలకు అవసరమైన పరికరాలు అందించడం అభినందనీయం
- అవకాశాలను సద్వినియోగం చేసుకుని ప్రతి గిరిజన బిడ్డ కష్టపడి చదువుకుని మంచి భవిష్యత్తు పొందాలి

**సర్వేపల్లి /మనుబోలు (మనసులో మాట) ఏప్రిల్ 17** గిరిజన బిడ్డలకు సాయం అందించడం తీర్చుకోలేని రుణమని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. మనుబోలులో శుక్రవారం అంగన్ వాడీ కేంద్రాలకు వస్తువుల పంపిణీ సందర్భంగా సౌత్ ఇండియా కృష్ణ ఆయిల్ అండ్ ఫాట్స్ కంపెనీ ఆధ్వర్యంలో మనుబోలు, పొదలకూరు, వెంకటాచలం మండలాల్లోని ఎస్టీ కాలనీల 69 అంగన్ వాడీ కేంద్రాలకు వస్తువుల పంపిణీ చేశారు. ఒక్కో అంగన్ వాడీ కేంద్రానికి రూ. 26,500 విలువైన వస్తువుల అందజేత సర్వేపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా రూ. 31.40 లక్షలతో వస్తువులు అందించిన సౌత్ ఇండియా కృష్ణ ఆయిల్ అండ్ ఫాట్స్ కంపెనీ అంగన్ వాడీ కేంద్రాలకు అందిన వస్తువుల్లో టీవీలు, గ్యాస్ స్టవ్ లు, కుక్కర్లు, కుర్చీలు, ఆట వస్తువులు, మ్యాట్లు, ప్లేట్లు, గ్లాసులు, స్పూన్లు తదితరాలు పోషన్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ అనంతరం ఆయన మాట్లాడుతూ అత్యంత పేదరికంలో ఉండే గిరిజన బిడ్డలు వెళ్లే అంగన్ వాడీ కేంద్రాలకు సౌత్ ఇండియా కృష్ణ ఆయిల్ అండ్ ఫాట్స్ కంపెనీ మంచి వస్తువులు అందించడం అభినందనీయమన్నారు. గిరిజనుల అభ్యున్నతికి సీఎస్ఆర్ నిధులతో సహకరిస్తున్న అన్ని కంపెనీలకు మేం రుణపడివున్నామని తెలిపారు. ఇప్పటికే సెయిల్ తో పాటు పామాయిల్ కంపెనీలన్నీ ఒక్కో గిరిజన కాలనీని దత్తత తీసుకున్నాయనీ తెలిపారు. కోట్లాది రూపాయల నిధులతో సెయిల్ కంపెనీ అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. అదానీ కృష్ణపట్నం పోర్టు కూడా మేజర్ పంచాయతీలైన ముత్తుకూరు, కృష్ణపట్నం దత్తత తీసుకుందనీ తెలిపారు. ఆ గ్రామాల్లోని ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో అన్ని వసతులు కల్పించడంపై అదానీ ఫౌండేషన్ ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనుల కోసం అమలవతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలను మన ప్రాంతంలోని చల్లా యానాదుల కోసం అమలు చేయాలని కోరుతున్నాం ఈ అంశాన్ని పార్లమెంటులోనూ ప్రస్తావించాలని మన ఎంపీలను సైతం కోరాం..వారు కూడా సానుకూలంగా స్పందించారనీ తెలిపారు.. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, అధికారులు ,టిడిపి మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కూటమి పాలనలో
# సంక్షేమం కరువు

- చంద్రబాబుకు అమరావతిలో దోపిడీ తప్ప ప్రజల అభివృద్ధి, సంక్షేమ పట్టదు
- చంద్రబాబు ఎన్నికలకు ముందు అనేక హామీలు ఇచ్చి, ప్రజలను మోసం చేశాడు
- చంద్రబాబుకు మాయ మాటలతో బురిడీ కొట్టించడం వెన్నతో పెట్టిన విద్య
- మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డా. కాకాణి గోవర్ధన్ రెడ్డి

మిగతా 4



# నిరంతరం గూడూరు ప్రజల కోసం

- ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ గూడూరు జాతీయ రహదారి కి
- ఎమ్మెల్యే పాశిం ఆధ్వర్యంలో బారికేడ్లుతొలగింపు
- గూడూరు ఎమ్మెల్యే నా? మజాకా?

**గూడూరు, మనసులో మాట (ఏప్రిల్ 17):** గత నాలుగు రోజులు క్రితం పోలీస్ అధికారులు ప్రజల సమస్యలు పట్టించుకోకుండా, వారికి నచ్చిన నిర్ణయాలతో జాతీయ రహదారి ని మూసివేయడం జరిగింది. అప్పటి నుండి గూడూరు నియోజకవర్గం లోని ప్రజలు, రాష్ట్ర నలు మూలల నుండి బస్సులు, గూడూరు పట్టణం లోకి రావాలి అంటే ఇబ్బంది పడే పరిస్థితి. రెండు రోజులు క్రితం గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ కి కొంతమంది జర్నలిస్ట్ లు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పలు రకాలుగా సమస్య ను పరిష్కారం చేయాల్సిందిగా విన్నవించారు. - మిగతా వార్త 4లో

# వేసవి ఎండలతో జాగ్రత్త

## - అవసరమైతేనే బయటకు రండి - కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు, ఏప్రిల్ 17 (మనసులో మాట):** జిల్లాలో భానుడి భగభగలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ఎండల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సుమిత్ కుమార్ సూచించారు. వేసవి తీవ్రత ప్రాణాంతకం కావచ్చుని, ప్రజలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన హెచ్చరించారు. శుక్రవారం మీడియా మిత్రులతో మాట్లాడిన కలెక్టర్.. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావద్దని కోరారు. ముఖ్యంగా గంగవరం, రొంపిచర్ల, - మిగతా వార్త 4లో

# విద్యాసంస్థల వద్ద పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే చర్యలు

## -ఎస్పీ తుషార్ డూడి



**చిత్తూరు, ఏప్రిల్ 17( మనసులో మాట):** విద్యాసంస్థల సమీపంలో పొగాకు ఉత్పత్తులను విక్రయించే వారిపై ఉక్కుపాదం మోపుతామని ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జిల్లావ్యాప్తంగా - మిగతా వార్త 4లో



# ఏసీబీ వలలో

## పలమనేరు నీటిపారుదల శాఖసీనియర్ అసిస్టెంట్

# అబ్దుల్ రజాక్

మిగతా 4



## నిరంతరం గూడూరు ప్రజల కోసం

- మొదటి పేజీ తరువాయి నెల్లూరు నుండి గూడూరు పట్టణం లోకి రావాలంటే దాదాపుగా నాలుగు కిలోమీటర్లు దూరం తిరుగు కొని రావాలి. స్పందించిన గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం జిల్లా ఎస్పీ అజితా వేజెండ్ల తో మాట్లాడి, ప్రభుత్వపెద్దల సహకారం తో ఈరోజు జాతీయ రహదారి లో పోలీస్ లు ఏర్పాటు చేసిన బారికేడ్లు, రాళ్లు తొలగించేలా చర్యలు తీసుకోవడం జరిగింది. అది గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ చెబితే కచ్చితంగా చేస్తాడు. ప్రజల కోసమే గూడూరు ఎమ్మెల్యే అని అర్థం అవుతుంది. శభాష్ గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ అంటున్న గూడూరుపట్టణ,నియోజకవర్గం ప్రజలు. అదేవిధంగా త్వరలో గూడూరు బైపాస్ కు 26 కోట్లతో ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం జరుతుందని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే తో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## ఏసీబీ వలలో అబ్దుల్ రజాక్



పలమనేరు ఏప్రిల్ 17 (మనసులో మాట) : ఏపీ నీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ కార్యనిర్వాహక సాంకేతిక నిపుణుల వారి కార్యాలయం నీటిపారుదల విభాగం నందు సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న అబ్దుల్ రజాక్ ను శుక్రవారం మధ్యాహ్నం కడప డిఎస్ పి సీతారామరావు అతనిని రెడ్ హ్యాండెడ్ గా 13వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కడప ఏసీబీ డీఎస్పీ విలేకరులతో మాట్లాడుతూ.... 2018 సంవత్సరంలో అప్పటి చెరువు కట్ట పనులు బిల్లులు5 లక్షల రూపాయలు పెండింగ్లో ఉండడం వలన నేటి పారుదల శాఖలో పనిచేస్తున్న అబ్దుల్ రజాక్ ను పలుదపాలుగా తనకు రావలసిన బిల్లులు మంజూరు చేయాలని ప్రతిమి లాడిన ప్రయోజనం లేకపోవడంతో పుంగనూరు మండలం చెందిన ఈశ్వరప్ప తిరుపతి ఏసీబీ అధికారులను ఆశ్రయించడం జరిగింది. ఈశ్వరయ్య తన వద్ద ఉన్న 13వేల రూపాయలు నగదును ఈ దినం సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ రజాక్ కు ఇస్తుండగా వారు వాళ్ళ పనిని పట్టుకోవడం జరిగిందన్నారు. చిత్తూరు జిల్లాలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచాలు అడిగితే ఏసీబీ అధికారులకు తెలపాలని ఆయన కోరారు. ఈ దాడుల్లో ఏసీబీ సీఐ లు మల్లికార్జున, విద్యాసాగర్, నరసింహారావు, ప్రసాద్ లతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవి ఎండలతో జాగ్రత్త

- మొదటి పేజీ తరువాయి విజయపురం మండలాల్లో ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదవుతున్నాయని, రాబోయే పది రోజుల్లో జిల్లావ్యాప్తంగా హీట్ వేవ్ (వడగాల్పులు) వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలను గుర్తు చేశారు. ఎండలో తిరగడం, తగినంత నీరు తాగకపోవడం వల్ల గతంలో మరణాలు సంభవించిన ఉదంతాలు ఉన్నాయని, ప్రజలు అశ్రద్ధ చేయకూడదని తెలిపారు. జిల్లాలో తాగునీటి కొరత రాకుండా మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలను ఆదేశించామన్నారు. అవసరమైన చోట కొత్త బోర్లు వేయడం, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఎల్నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున, ప్రజలు నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని కోరారు. రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ, భారత వాతావరణ విభాగం ఇచ్చే ముందస్తు సమాచారాన్ని ఎప్పటికప్పుడు గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా ప్రజలకు చేరవేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఎండల తీవ్రత దృష్ట్యా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి అనర్థాలు జరగకుండా సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

# కూటమి పాలనలో సంక్షేమం కరువు



**సర్వేపల్లి/ మనుబోలు (మనసులో మాట) ఏప్రిల్ 17..** కూటమి పాలనలో సంక్షేమం కరువైందని మాజీ మంత్రి వర్యులు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు "డా" కాకాణి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, సర్వేపల్లి నియోజకవర్గం, మనుబోలు మండలం, గొట్లపాలెం, పిడూరు పాలెం గ్రామాలలో శుక్రవారం పర్యటించిన గొట్లపాలెంలో పంది పాటి రాఘవరెడ్డి ఇంట్లో కార్యకర్తలతో మాట్లాడి ,ఇటీవల మరణించిన చింత రమణారెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. అదేవిధంగా పిడూరు పాలెం లో అనారోగ్యానికి గురైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉగ్గుమూడి వేణుగోపాల్ రెడ్డిని పరామర్శించి, వైఎస్ఆర్ సీపీ అభిమాని జనార్ధన్ రెడ్డికి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ పేరిట అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేశాడన్నారు.

చంద్రబాబు హయాంలో రైతులు, తీవ్ర నిరాశ, నిస్పృహలకు లోనవుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు వ్యవసాయాన్ని పట్టించుకోకుండా రైతుల పట్ల తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నాడన్నారు .రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర లేక భారీగా నష్టపోయారనీ తెలిపారు. రైతులు దళారీలకు ధాన్యం అమ్మిన తర్వాత మార్కెట్ లో రేట్లు పెరగడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు.

అధికారులు ఇప్పుడే మేల్కొన్నట్లు , ప్రతి గింజా ధాన్యాన్ని కొంటామని జాయింట్ కలెక్టర్ ప్రకటన జారీ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రైతులు ధాన్యాన్ని తెగనమ్ముకున్నప్పుడు జాయింట్ కలెక్టర్ కు కనిపించలేదా అన్నారు. జాయింట్ కలెక్టర్ ఈరోజే నిద్రలేచి ధాన్యం కొనుగోలు చేస్తామని ప్రకటించడం పట్ల రైతులు తీవ్రంగా మండిపడుతున్నారు

రైతులకు యూరియా అందక, అష్ట కష్టాలు పడి పండించుకున్న ధాన్యానికి గిట్టుబాటు ధర లేక, అన్ని విధాల నష్టాల పాలయ్యారనీ తెలిపారు. ఇరిగేషన్ పేరిట దొంగ బిల్లులు చేసుకొని తెలుగుదేశం నాయకులు, ఇరిగేషన్ అధికారులు, లాలూచీపడి దొంగ బిల్లుల సొమ్ము పంచుకున్నారని ఆరోపించారు. ఇరిగేషన్ లో జరిగిన అవినీతి, అక్రమాలపై, ఏ రోజు విచారణ జరిగిన తెలుగుదేశం నాయకులు, ఇరిగేషన్ అధికారులు, జైలు పాలు కావడం ఖాయం అన్నారు. గ్రామాలలో ప్రజలు జగన్మోహన్ రెడ్డి హయాంలో రైతులకు గిట్టుబాటు ధర లభించిందని, అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండే వాళ్ళమని, నేడు ఆ పరిస్థితులు లేవంటూ తమ బాధ వ్యక్తం చేస్తున్నారనీ తెలిపారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు ఇల్లు మంజూరు చేశారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఒక ఇంటిని మంజూరు చేయకుండా, గతంలో మంజూరైన ఇళ్లను పూర్తి చేయకుండా, నిరుపేదలు చెట్ల కిందనే నివసించాలన్నట్లు వ్యవహరిస్తున్నారనీ తెలిపారు. కొత్త పెన్షన్లు మంజూరు కాక ప్రజలు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. చంద్రబాబు మాటలు అన్నీ నీటి మూటలే తప్ప, వాస్తవ రూపం దాల్చడం లేదన్నారు .చంద్రబాబు పాలనతో విసిగి, వేసారి పోయిన ప్రజలు, జగన్మోహన్ రెడ్డి పాలనను కోరుకుంటున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఎవరికి ఏ అవసరం వచ్చినా, వెంటనే స్పందించి అన్ని విధాల అండగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పందుల బెడదతో వరి పంటలకు తీవ్ర నష్టం రైతుల ఆవేదన





**ధర్మవరం ఏప్రిల్ 17 (మనసులో మాట)..** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని చెరువుకట్ట ఆయకట్టు భూముల్లో సుమారు 15 ఎకరాల్లో వరి సాగు చేస్తున్న రైతులు పంట చేతికొచ్చే సమయంలో పందుల బెడదతో తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై పందుల యజమానులకు ఎన్నిసార్లు తెలియజేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా రైతు సంఘం అధ్యక్షునికి పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ, "నాకు సంబంధం లేదు" అంటూ స్పందించారని రైతులు తెలిపారు. పందుల పెంపకదారులు నిర్లక్ష్యంగా పందులను వదిలేయడంతో దాదాపు ఒక ఎకరానికి పైగా వరి పంట పూర్తిగా ధ్వంసమైందని చెప్పారు. ఎకరాకు సుమారు రూ.80,000 ఖర్చు పెట్టి రేయింబవళ్లు కష్టపడుతున్న రైతులు, పంట కోతకు సిద్ధమైన సమయంలో ఇలా పందులు పంటను నాశనం చేయడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై బాధిత రైతులు ధర్మవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పోలీసు వారు రైతులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు రైతులు తెలిపారు. పంటలను రక్షించేలా సంబంధిత అధికారులు, పందుల యజమానులు తక్షణ చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# విద్యాసంస్థల వద్ద పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే చర్యలు

### -ఎస్పీ తుషార్ డూడి

- మొదటి పేజీ తరువాయి 'ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్' పేరుతో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పాఠశాలలు, కళాశాలలకు 100 మీటర్ల పరిధిలో సిగరెట్లు, ఖైనీ, గుట్కా వంటి పొగాకు ఉత్పత్తులను విక్రయించడం చట్టరీత్యా నేరమని ఎస్పీ పేర్కొన్నారు. ఈ నిబంధనలను ఉల్లంఘించే పాన్ షాపులు, కిరాణా షాపులపై స్థానిక పోలీసులు, ఈగల్, ఎస్బీ బృందాలు సంయుక్తంగా ఆకస్మిక దాడులు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఇందులో భాగంగా ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు జిల్లావ్యాప్తంగా 612 కేసులు నమోదు చేసి, రూ. 69,500/- జరిమానా విధించామన్నారు. గత ఏడాది మొత్తం 1901 కేసులు నమోదు చేసి, రూ. 2,77,700/- జరిమానా వసూలు చేశామన్నారు. "పొగాకు ఉత్పత్తుల వల్ల ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుంది. ముఖ్యంగా విద్యాసంస్థల వద్ద ఇవి లభ్యమైతే విద్యార్థులు వ్యసనాల బారిన పడే ప్రమాదం ఉంది. అందుకే వ్యాపారులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పొగాకు విక్రయాలను నిలిపివేయాలి" అని ఎస్పీ కోరారు. చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని, భవిష్యత్తులో ఈ తనిఖీలను మరింత విస్తృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.



## పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన శ్రీనివాస్ యాదవ్ పై

# ఘాటు వ్యాఖ్యలు

**- జనసేన నాయకులు డాక్టర్ ఆకుల గజేంద్ర ప్రసాద్**

పలమనేరు ఏప్రిల్ 17 ( మనసులో మాట) : బోడె రామచంద్ర యాదవ్ బీసీ సంకల్ప దీక్షలో భాగంగా తెలంగాణ నుంచి వచ్చి కూటమి నాయకులు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ గురించి అనుచిత వ్యాఖ్యలు చేసినందుకుగాను పలమనేరులో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని జనసేన పార్టీ నాయకులు డాక్టర్ ఆకుల గజేంద్రప్రసాద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడే అర్హత శ్రీనివాస్ యాదవ్ కి ఉందా ఒకసారి నీ గురించి నువ్వు ఆలోచించుకొని ఉన్నతమైన వ్యక్తుల గురించి మాట్లాడటమే నీకు మంచి పద్ధతి కాదని ఘాటుగా విమర్శించారు. పబ్లిసిటీ కోసం ఏది పడితే అది మాట్లాడితే జన సైనికులు ఊరుకునే పరిస్థితి లేదని నీ ఇంటికి వచ్చి నీ కథ చూస్తామని ఆయన హెచ్చరించారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో ప్రతిభ చూపిన

# ఏపీ మోడల్ కళాశాల

**- ప్రిన్సిపాల్ పద్మశ్రీ**



**ధర్మవరం ఏప్రిల్ 17 (మనసులో మాట)..** పట్టణంలోని గుట్ట కింద పల్లి లో గల ఏపీ మోడల్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో విద్యార్థులు మంచి ప్రతిభ ఘనపరిచినారని ప్రిన్సిపాల్ పద్మశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి సంవత్సరం 49. 1 శాతము, ద్వితీయ సంవత్సరం 65 శాతం ఉత్తీర్ణతా శాతం నమోదు కావడం జరిగిందని తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపులో 75 శాతం నమోదు కాగా, అత్యధిక మార్కులు సి. యశ్వంత్ 38 మార్కులు సాధించారు అని తెలిపారు. బైపిసి గ్రూపులో ఉత్తీర్ణత శాతం 47 నమోదు కాగా, అత్యధిక మార్కులు పి. ప్రణతి 417 మార్కులు, సీసీ గ్రూపులో 47 శాతం ఉత్తీర్ణతగా, అత్యధిక మార్కులు ఆర్ అస్మిత 452 మార్కులు సాధించడం జరిగిందన్నారు. అదేవిధంగా ద్వితీయ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో 76 శాతము విద్యార్థులు ఉత్తీర్ణత చెందగా, 842 మార్కులను కైవసం చేసుకున్నారన్నారు. బైపీసీ గ్రూపులో 79 శాతము ఉత్తీర్ణత చెందగా, అత్యధిక మార్కులు ఏ. అవినాష్ 935 మార్కులు, అదేవిధంగా సిఇసి గ్రూపులో 56 శాతము ఉత్తీర్ణత చెందగా అత్యధిక మార్కులు 824 మార్కులను బి. జశ్విత కైవసం చేసుకున్నారని తెలిపారు. ఎం ఈ సి గ్రూపులో 14 శాతము ఉత్తీర్ణత నమోదు కాగా, అత్యధిక మార్కులను వి పల్లవి 805 మార్కులను కైవసం చేస్తుందని తెలిపారు. ఉత్తీర్ణత, మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ పద్మశ్రీ తో పాటు అధ్యాపకులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

# త్రాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించండి



**పలమనేరు ఏప్రిల్ 17 ( మనసులో మాట) :** పలమనేరు రూరల్ మండలంలోని మొసలి మడుగు గ్రామంలో త్రాగునీటికి ఏళ్ల తరబడి సతమతమవుతున్న వీధిలో ఉన్న యానాదులతోపాటు వీధిలోని ప్రజలకు ఏళ్ల తరబడి త్రాగునీటికి అష్ట కష్టాలు పడుతున్నారు. గ్రామంలో రెండు త్రాగునీటి ట్యాంకులు ఉన్నాయి. అందులో 1 రోడ్డు పక్కన ఉన్న నీళ్ళ ట్యాంకును గత 20 ఏళ్ళకు ముందు అటవి శాఖ వారు నిర్మించారు. ప్రస్తుతం ఈ ట్యాంకు బండమీద ఇళ్ళ వద్ద బోరు నుంచి పైపులైన్ ద్వారా వచ్చే నీళ్ళను ట్యాంకుకు కనెక్షన్ ఇచ్చారు. ట్యాంకు నుండి గ్రామానికి వచ్చే రిటర్న్ కనెక్షన్ లేనందున నీళు ్ళ రావడం లేదు.ఈ ట్యాంకు శుభ్రం చేయడానికి నిచ్చెన లేక కొన్నిసార్లు కాకులు కోతులు నీటి ట్యాంకులో పడి చనిపోయిన సందర్భాలు ఉన్నాయి. ఈ ట్యాంకును వెంటనే బాగుచేసి నీటి సరఫరా అందించాలి?(గ్రామంలో 2) వ ట్యాంకు గత 20 ఏళ్ళకు ముందు సత్య సాయి ట్రస్ట్ ద్వారా అప్పటి ప్రభుత్వం గ్రామానికి త్రాగు నీటి కొరకు నాశనకంతో నిర్మించిన నీళ్ల ట్యాంకు గత పది సంవత్సరాలుగా పగుళ్లు ఏర్పడి ట్యాంక్ నుండి నీళ్ళు లీకేజీ కారణంగా ఈ ట్యాంకు పక్కన ఇళ్లపై కరెంటు ట్రాన్స్ఫర్ పైన కూలడానికి సిద్ధంగా ఉంది ఈ ట్యాంకు ఎప్పుడు ఇళ్ళపై కూలుతుందోనని పక్కనున్న ఇండ్లలోని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.గత కొన్నేళ్ళుగా ట్యాంకును శుభ్రం చేయడానికి కూడా భయపడి శుభ్రం చేయడం మానేశారు. ఈ విషయాన్ని పలుమార్లు సంబంధించిన అధికారులకు సమాచారం ఇచ్చారు. కానీ ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామానికి కొత్తగా మంచినీళ్ళ ట్యాంకును నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రస్తుతం ఈ ట్యాంకు ద్వారా వచ్చే నీటి సరఫరా గ్రామానికి చాలడం లేదు ట్యాంకర్ ఉండే వచ్చే నీళ్లు పూర్తిగా కిందికి వెళ్లిపోతున్నాయి. పైనున్న వీది మిట్టగా ఉన్నందున నీళ్లు రావడం లేదు. వారం పది రోజులకు ఒకసారి రెండు మూడు బిందులు మాత్రమే వస్తున్నాయి. ఈ నీళ్లు కూడా త్రాగడానికి ఏ మాత్రం పనికిరావు పై వీధిలో ఉన్న యానాదులతోపాటు వీధిలోని ప్రజలకు వయోవృద్ధులకు త్రాగునీటి కష్టాలు తప్పడం లేదు.బండమీద నుండి డైరెక్ట్ గా వచ్చే నీళ్లను రోడ్డు దాటి తెచ్చుకోలేకపోతున్నారు. అది కూడా కరెంటు ఉన్న సమయంలో మోటార్ వేస్తేనే ఈ నీళ్లు కూడా వస్తాయి. ఈ డైరెక్ట్ కనెక్షన్ కు కొంతమంది ఇంటికి కొళాయి కనెక్షన్ ఇచ్చుకున్నారు. అందువలన ఈ నీళ్లు కూడా సక్రమంగా రావడం లేదు. గ్రామంలోని త్రాగునీటి పబ్లిక్ కొళాయిలు పూర్తిగా పాడైనాయి కాస్త కోస్తా వచ్చే నీళ్లు వచ్చిన కొళాయిలకు ట్యాంకులు విరిగిపోవడంతో వృధాగా వెళ్ళే పరిస్థితిలో ఉన్నది వీటి మరమత్తులు వెంటనే చేపట్టాలి. గ్రామానికి త్రాగునీటి కొరకు గత ఏడాది సమ్మర్లో రోడ్డు పక్కన బోరు వేశారు.ఈ బోరు వేశారే కానీ సంవత్సరం పైబడుతున్నా ఇంతవరకు గ్రామానికి నీటి సప్లై అందించలేదు. ఈ బోరుకు కొత్తగా నీళ్ళ బ్యాంకును నిర్మించి గ్రామానికి త్రాగునీటికి ఈ బోరు నుంచి పైపులైన్ వెంటనే చేపట్టి గ్రామానికి త్రాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని పలమనేరు యం పి డి ఓ భాస్కర్ కు కూడా చెప్పారు.ఆయన కూడా గ్రామానికి వచ్చి స్వయానా పరిశీలించి సాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించడానికి ప్రయత్నిస్తామని చెప్పారు.ఈ విషయాన్ని పెంగరగుంట పంచాయతీ సెక్రటరీకి కూడా అనేక సార్లు చెప్పారు ఆమె గత 20 రోజులకు ముందు ఇంటి ఇంటి పన్ను వసూళ్లకు రెండు మూడు సార్లు గ్రామానికి వచ్చారు. ఆమె స్వయంగా పరిశీలించి రెండు మూడు రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.కావున జిల్లా కలెక్టరు. సంబంధిత అధికారులు స్పందించి గ్రామానికి త్రాగు నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని యానాదులతో పాటు గ్రామస్తులు కోరుతున్నారు.

## విజయదుందుభి మోగించిన కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం - ప్రిన్సిపాల్ ఏ. చంద్రకళ

**ధర్మవరం ఏప్రిల్ 17 (మనసులో మాట)** మండల పరిధిలోని మోటుమర్ల వద్దగల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో విద్యార్థినీలు విజయదుందుభి మోగించడం జరిగిందని ప్రిన్సిపాల్ ఏ.చంద్రకళ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మొదటి సంవత్సరం విద్యార్థులు 34 మందికి గాను 28 మంది ఉత్తీర్ణత సాధించారని, ఉత్తీర్ణత శాతం 82.3 గా నమోదు కావడం జరిగిందన్నారు. అత్యధిక మార్కులు లో ఎస్ శిల్ప 437/500 మార్కులు సాధించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 33 మందికి గాను 22 మంది ఉత్తీర్ణత సాధించి 66.6 రాతము నమోదు కావడం జరిగిందని తెలిపారు. ఇందులో అత్యధిక మార్కులు కే. భార్గవి 831/1000 సాధించడం జరిగిందన్నారు. అనంతరం ఉత్తీర్ణులైన, అత్యధిక మార్కులు తెచ్చిన విద్యార్థినీలకు అధ్యాపకురాలు, బోధనేతర సిబ్బంది అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.





# బాలల హక్కుల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**- ఐసీడీఎస్ పీడీ వెంకటేశ్వరి**




**చిత్తూరు, ఏప్రిల్ 17 (మనసులో మాట):** నేటి బాలలే రేపటి పౌరులని, వారిని వేధింపులు, హింస, దోపిడీ నుండి కాపాడటం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా మహిళా సంక్షేమ సాధికారత అధికారిణి డి. వెంకటేశ్వరి పిలుపునిచ్చారు. పలమనేరు, కుప్పం రెవెన్యూ డివిజన్ల క్షేత్రస్థాయి అధికారులతో శుక్రవారం జిల్లా సచివాలయంలోని డీఆర్ డీఏ సమావేశ మందిరంలో 'బాలల హక్కుల రక్షణ'పై ఒక రోజు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరి మాట్లాడుతూ.. ఈ నెల 19న అక్షయ తృతీయ సందర్భంగా జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా అధికార యంత్రాంగం అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, కౌమార దశలో గర్భం దాల్చడం వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలపై గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో గ్రామస్థాయి బాల పరిరక్షణ కమిటీలు క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. పాఠశాలలు, హాస్టళ్లలో బాలల భద్రతపై జాతీయ బాలల హక్కుల కమిషన్ మార్గదర్శకాలను అధికారులు కచ్చితంగా పాటించాలని ఆమె స్పష్టం చేశారు. ఈ వర్క్ షాప్‌లో రిసోర్స్ పర్సన్లు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. జేజే చట్టం-2015, పోక్సో చట్టం-2012, విద్యా హక్కు చట్టం, బాల్య వివాహాల నిషేధ చట్టాలపై సమగ్ర ప్రెజెంటేషన్ ఇచ్చారు. విద్యార్థులు మాదక ద్రవ్యాల బారిన పడకుండా హెడ్ మాస్టర్లు, వార్డెన్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ సిఐ శ్రీనివాసులు, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ నిర్మల, జిల్లా బాలల సంరక్షణ అధికారి డా. సుబ్రమణ్యం, సమగ్ర శిక్ష జిసిడిఓ ఇంద్రాణి, డీసీపీయూ సిబ్బందితో పాటు పలమనేరు, కుప్పం డివిజన్లకు చెందిన సీడీపీఓలు, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, సచివాలయ విద్యా కార్యదర్శులు పాల్గొన్నారు.



# కొనసాగుతున్న అగ్నిమాపక వారోత్సవాల వేడుకలు

### - ఫైర్ ఆఫీసర్ నరసింహులు

**ధర్మవరం ఏప్రిల్ 17 (మనసులో మాట)..** పట్టణంలోని పలుచోట్ల సంజయ్ నగర్ లో గల అగ్నిమాపక కేంద్రం ఫైర్ ఆఫీసర్ నర్సింలు ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలు, పోస్టర్లను ప్రజలకు పంపిణీ చేస్తున్నారు. అంతేకాకుండా మాకు డ్రిల్లు కూడా నిర్వహిస్తూ మరింత అవగాహనకు వారు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా నాల్గవ రోజు వాసవి జూనియర్ కాలేజ్ నందు వివిధ రకాల అగ్ని ప్రమాదాలపై అనగా ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లు లీక్ అయినప్పుడు లేదా ఫైర్ అయినప్పుడు ఇండ్లలో జరిగే ఆయిల్ ఫైల్స్ ఎలక్ట్రికల్ ఫైర్లపైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే రిస్కు మెథడ్స్ ద్వారా అవగాహన కల్పించడం జరిగిందని ఫైర్ ఆఫీసర్ తెలిపారు. తదుపరి మార్క్ డీల్ నిర్వహించి షేపుగా ఏ విధంగా బయటికి రావాలన్న డెమోను కూడా చూపించడం జరిగిందని వారు తెలిపారు. తదుపరి అగ్నిమాపక కేంద్రం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఏవైనా ప్రమాదాలు సంభవించినప్పుడు స్థానిక అగ్నిమాపక కేంద్రం ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్ 08559-220626 లేదా అగ్నిమాపక అధికారి ఫోన్ నెంబర్ 9963740213 లేదా టోల్ ఫ్రీ నెంబర్ 101 కు సమాచారం ఇవ్వవచ్చునని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని అగ్ని ప్రమాదాల నుండి బయటపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక కార్యాలయ సిబ్బంది, కళాశాల విద్యార్థులు, ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన యూకేజీ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు..

### - కరస్పాండెంట్ మల్లికార్జున



ధర్మవరం ఏప్రిల్ 17 (మనసులో మాట) పట్టణములోని యశోద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో యూకేజీ గ్రాడ్యుయేషన్ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని కరస్పాండెంట్ మల్లికార్జున తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ చిన్నవయసులోనే పిల్లలలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ నేర్పించడం మా ప్రధాన లక్ష్యము అని తెలిపారు. ప్రాథమిక విద్య పిల్లల భవిష్యత్తులో బలమైన పునాది వేస్తుందని తెలిపారు. చిన్నారులు గ్రాడ్యుయేషన్ డే లో గౌడ్లు క్యాపులు ధరించి ఎంతో ముద్దుగా కనిపించడం జరిగిందన్నారు. అనంతరం కరెస్పాండెంట్ విద్యార్థులకు సర్టిఫికెట్లను, మెడల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అనూప్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఝాన్సీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజల వినతులను సకాలంలో పరిష్కరించండి

### -గురజాల చెన్నకేశవుల నాయుడు




**చిత్తూరు, ఏప్రిల్ 17 (మనసులో మాట):** ప్రజా దర్బార్‌కు వచ్చే ప్రజల వినతులను, వారి సమస్యలను అధికారులు బాధ్యతగా తీసుకుని సకాలంలో పరిష్కరించాలని జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్ గురజాల చెన్నకేశవుల నాయుడు సూచించారు. శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నకేశవుల నాయుడు మాట్లాడుతూ.. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎంతో ఆశతో ఎమ్మెల్యే కార్యాలయానికి వస్తుంటారని, వారి వినతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా పరిష్కారం చూపాలన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి అందిన వినతులను ఆయన స్వయంగా పరిశీలించి, కొన్ని సమస్యల పరిష్కారానికి అక్కడికక్కడే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి ఆదేశాలు జారీ చేశారు. ప్రజా దర్బార్ లో వివిధ సమస్యలపై ప్రజల నుంచి మొత్తం 23 వినతులు అందాయి. చిత్తూరు రూరల్ ఎంపీడీవో శ్రీనివాసులు, మున్సిపల్ డీఈ రమణ ప్రజల విన్నపాలను నమోదు చేసుకుని, సత్వర పరిష్కారానికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గుడిపాల ఎంపీపీ జి.హరి, సింగల్ విండో అధ్యక్షుడు నీరజాక్షుల నాయుడు, నగర టీడీపీ అధ్యక్షుడు నరేష్ చౌదరి, నాయకులు వెంకటేష్ యాదవ్, అశోక్ ఆనంద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రీయ విద్యాలయాలతో విద్యాప్రమాణాలు మెరుగు

### -కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు, ఏప్రిల్ 17 (మనసులో మాట) :** జిల్లాలో రెండు కేంద్రీయ విద్యాలయాల స్థాపనతో ప్రాథమిక, మాధ్యమిక విద్యా ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడతాయని కలెక్టర్ సుమిత్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా సాగిన ప్రయత్నాలు ఫలించి, వచ్చే వారం నుంచే ఈ పాఠశాలలు ప్రారంభం కానున్నట్లు ఆయన శుక్రవారం మీడియా ప్రతినిధులకు వెల్లడించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ప్రోత్సాహం, పార్లమెంట్ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో చిత్తూరు, కుప్పంకు కేంద్రీయ విద్యాలయాలు మంజూరయ్యాయని తెలిపారు. ఇప్పటికే ఉపాధ్యాయుల నియామక ప్రక్రియ పూర్తయిందని... లాటరీ విధానం ద్వారా విద్యార్థుల ఎంపికను పారదర్శకంగా నిర్వహించామన్నారు. మంచి స్పందన రావడంతో అన్ని సీట్లు భర్తీ అయ్యాయని వివరించారు. పాఠశాలల నిర్వహణకు తాత్కాలిక వసతులు సిద్ధమయ్యాయన్నారు. చిత్తూరులో పాత సిల్క్ సెంటర్, కుప్పంలో ద్రవిడ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో తరగతులు ప్రారంభం కానున్నాయన్నారు. విద్యార్థులకు అవసరమైన బెంచీలు, సిట్టింగ్ మెటీరియల్ తదితర మౌలిక సదుపాయాల కల్పన మరో మూడు నాలుగు రోజుల్లో పూర్తి చేస్తామని కలెక్టర్ చెప్పారు. విద్యా రంగ అభివృద్ధిలో ఇదొక ముఖ్యమైన మైలురాయి అని అభివర్ణించిన ఆయన... ఈ విద్యాలయాల సాధనకు కృషి చేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, ప్రజాప్రతినిధులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# జాతీయ సాహితీసదస్సు గోడపత్రికల ఆవిష్కరణ



**పలమనేరు ఏప్రిల్ 17 ( మనసులో మాట) :** మండలి వెంకటకృష్ణారావు శతజయంతి సందర్భంగా ఈనెల 25వ తేదీన తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి కళామందిరంలో జాతీయ సాహితీ సదస్సు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పి.తులసినాథం నాయుడు, పలమనేరు బాలాజీ తెలిపారు. శుక్రవారం ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికలను కళామందిరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పలమనేరు శాసనసభ్యులు అమరనాథరెడ్డి, అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, ప్రపంచ తెలుగు రచయితల సంఘం కార్యదర్శి డాక్టర్ జీవి పూర్ణచంద్, పురపాలక కమిషనర్ రమణారెడ్డి తదితరులు హాజరవుతారన్నారు. నాలుగు విభాగాలుగా సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఒక్కొక్క సదస్సుకు వేరువేరుగా వక్తలు విచ్చేసి ఉపన్యసిస్తారు. అన్నారు. గోడపత్రికల ఆవిష్కరణ కార్యక్రమంలో తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి కార్యదర్శి పుష్ప, నరేంద్రబాబు, చంద్రశేఖరయ్య, డాక్టర్ రజని,డాక్టర్ రాజశేఖర్, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# దొంగకు దేహశుద్ధి చేసిన స్థానికులు

### అనంతరం పోలీసులకు అప్పగింత

ధర్మవరం ఏప్రిల్ 17 (మనసులో మాట) పట్టణంలోని సాయి నగర్ లో శుక్రవారం తెల్లవారుజామున ఓ యువకుడు వీధిలో సంచరిస్తూ చిన్నారుల సైకిల్ దొంగలించాడు. అదే సైకిల్లో ఆ వీధి అంతా సంచరిస్తూ పీర్ల జావిద్ వద్ద ఒక ఇంటి ముందు ఉన్న ద్విచక్ర వాహనంపై కన్ను వేశాడు. మెల్లగా చుట్టుపక్కల మొత్తం గమనించి టీవీఎస్ పక్కన కూర్చొని మెల్లగా ఆ బండిని దొంగతనం చేసుకొని వెళ్ళాడు. తదుపరి వీధి కుక్కలు ఎక్కువగా మొరగడంతో కుటుంబ సభ్యులు అప్రమత్తమై, విని వెంటనే ఆ దొంగను పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. అనంతరం స్థానికుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.



## మారమ్మ తల్లి ఊరేగింపు

పలమనేరు ఏప్రిల్ 17 (మనసులో మాట ); పట్టణంలోని ఘంటా ఊరు బీసీ కాలనీలో వెలసి ఉండు శ్రీ తిరుపతి గంగమ్మ దేవస్థానంలో పౌర్ణమి సందర్భంగా ఆలయ చైర్మన్ డాక్టర్ మురుగన్ ఆధ్వర్యంలో మారెమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం రథోత్సవం పై స్వామి వారికీ మాంగల్య దారం చేపట్టారు. అనంతరం పౌర్ణమి సందర్భంగా ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని డాక్టర్ మురుగన్ దంపతులు అందరికీ స్వయంగా వడ్డించడం జరిగింది. మారెమ్మ తల్లిని గంగమ్మ తల్లిని దర్శించుకోవడానికి భారీ సంఖ్యలో ప్రజలు హాజరై స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది. వచ్చిన భక్తులకు అన్నదానం చేపట్టారు.

## పొదలకూరు సబ్‌స్టేషన్ షిఫ్ట్ ఆపరేటర్ పై చర్యలు

**సర్వేపల్లి /పొదలకూరు (మనసులో మాట) ఏప్రిల్ 17..** పొదలకూరు విద్యుత్ సబ్ స్టేషన్లో వ్యవసాయం కోసం ఫీడర్ ఆన్ చెయ్యాల్సిన సమయంలో మద్యం మత్తులో జోగుతున్న షిఫ్ట్ ఆపరేటర్ బాలమురళి కృష్ణ పై విద్యుత్ శాఖ అధికారులు శు క్రవారం చర్య తీసుకున్నారు . ఉదయం 6.30 గంటలకు ఇవ్వాల్సిన వ్యవసాయ విద్యుత్ ఉదయం 7:30 అయినప్పటికీ ఇవ్వకపోవడంతో పొదలకూరు సబ్ స్టేషన్ లో వ్యవసాయ ఫీడర్లను పునర్ధించడంలో ఆలస్యం జరగడంతో మద్యం మత్తులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న షిఫ్ట్ ఆపరేటర్ కె బాల మురళి కృష్ణపై చర్యలు తీసుకోవాలని రైతులు,పట్టణ ప్రజలు కోరడంతో చర్య తీసుకున్నారు. ఈ సందర్బంగా పొదలకూరు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు సుబ్రహ్మణ్యం మీడియాతో మాట్లాడుతూ మద్యం మత్తులో విధులు నిర్వహించిన షిఫ్ట్ ఆపరేటర్ బాల మురళి కృష్ణ పై తక్షణమే విధుల నుంచి బహిష్కరిచడం జరిగింది అని చెప్పారు.అతనిపై ఉన్నతఅధికారులకు పిర్యాదు చేశామని అన్నారు.పై అధికారుల ఆదేశాల మేరకు శాఖ పరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని మీడియాకు తెలియజేశారు.,

## శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు: సీఐ



**రాయచోటి, (మనసులో మాట) ఏప్రిల్ 17..** రాయచోటిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని అర్బన్ సీఐ వెంకటాచలపతి హెచ్చరించారు. డీఎస్పీ కృష్ణమోహన్ ఆదేశాల మేరకు కొత్తపల్లిలో పోలీసు సిబ్బందితో కలిసి ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా యువత గంజాయి, సొల్యూషన్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా ఉన్న ప్రదేశాలను గుర్తించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాయచోటిలో పోలీస్ యాక్ట్ 30 అమలులో ఉందని, రాత్రి 10:30 తర్వాత అత్యవసరం అయితే తప్ప బయట తిరగకూడదన్నారు. వ్యాపారులు కూడా సమయానికి దుకాణాలు మూసివేయాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు, చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

# పలమనేరులో హోరెత్తిన బుల్లెట్ ట్రైన్ సాధన గళం

### - భారీ ర్యాలీ చేపట్టిన పలమనేరు పరిరక్షణ సమితి




**పలమనేరు ఏప్రిల్ 17 ( మనసులో మాట):** పలమనేరు అభివృద్ధిని కాంక్షిస్తూ, చెన్నై-బెంగళూరు బుల్లెట్ ట్రైన్ స్టాప్ సాధన కోసం పలమనేరు పరిరక్షణ సమితి ( పి పి ఎస్) ఆధ్వర్యంలో నిర్వహించిన అఖిల పక్ష భారీ ర్యాలీ జనసంద్రమై హోరెత్తింది. పట్టణంలోని మిట్టపైన గల ఎన్జీఓ హోమ్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ జవిలి వీధి, బజార్ వీధి, గంగమ్మ గుడి వీధి మీదుగా శ్రీకృష్ణదేవరాయ సర్కిల్ వరకు సాగింది. అనంతరం నెహ్రూ సర్కిల్ వద్ద భారీ మానవహారం నిర్వహించి ప్రజలు తమ ఆకాంక్షను ఐక్యతను చాటారు.ఈ సందర్భంగా పి.పి.ఎస్ అధ్యక్షుడు టి.ఎల్. నరసింహులు మాట్లాడుతూ... బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులో పలమనేరును విస్మరించడం ఈ ప్రాంత ప్రజలకు చేసే తీరని అన్యాయమని మండిపడ్డారు. రెవెన్యూ డివిజన్ కేంద్రమైన పలమనేరులో స్టాప్ ఇవ్వడం అన్ని విధాలా సమంజసమని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి ఇక్కడ స్టేషన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.జనరల్ సెక్రటరీ వి. నారాయణ మాట్లాడుతూ... పలమనేరు చుట్టుపక్కల వందలాది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు విద్యార్థులు ఉన్నారని, బుల్లెట్ ట్రైన్ స్టాప్ వల్ల ఈ ప్రాంతం పారిశ్రామికంగా, ఆర్థికంగా ఊపందుకుంటు ందని అన్నారు. ఇది కేవలం ఒక స్టేషన్ కోసం చేస్తున్న పోరాటం కాదని, మన బిడ్డల భవిష్యత్తు కోసం చేస్తున్న యుద్ధమని పేర్కొన్నారు.ఈ భారీ ర్యాలీలో మధు కాలేజ్ అధినేత కృష్ణమూర్తి రెడ్డి, సాయి చైతన్య కాలేజ్ వెంకటరమణారెడ్డి, పాల్గొని విద్యార్థి లోకానికి దిశా నిర్దేశం చేశారు. వివిధ కళాశాలల యువత, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, గృహిణులు, మహిళలు, వివిధ కుల సంఘాలు, వర్గాల వారు పెద్ద ఎత్తున పాల్గొని మద్దతు తెలిపారు. వ్యాపార వర్గాలు స్వచ్ఛందంగా పాల్గొని సంఘీభావం ప్రకటించాయి. ఈ కార్యక్రమంలో విజయకుమార్ రెడ్డి, రామచంద్ర, రాఘవయ్య, సన్నీ రాజు, పొన్ముడి, వీరభద్ర గౌడు, రెడ్డెప్ప నాయుడు, సురేంద్ర, వెంకట్, సుభాన్, రెడ్డివారి గిరీష్, విజయ్ కుమార్, శ్రీపురం సీతారామయ్య తదితర ప్రముఖులతో పాటు అన్ని కుల, మత సంఘాల నాయకులు, ఎన్జీఓలు, విలేకరుల భారీ సంఖ్యలో పాల్గొన్నారు.పలమనేరు ఐక్యతను చాటిన ఈ ర్యాలీ, ప్రభుత్వాల కళ్ళు తెరిపిస్తుందని పి పి ఎస్ నాయకులు ధీమా వ్యక్తం చేశారు.

# పిఎస్‌యు విద్యార్థి సంఘం పోరాటానికి ఫలితం

### - రఘు మేడ్జి స్కూల్ ప్రచార బ్యానర్ల తొలగింపు




ధర్మవరం ఏప్రిల్ 17 (మనసులో మాట) పట్టణంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన రఘు మేడ్జి స్కూల్ ప్రచార బ్యానర్లు, ఫ్లెక్సీలు తొలగించడంలో పిఎస్‌యు విద్యార్థి సంఘం పోరాటం ఫలించింది.

వివరాల్లోకి వెళితే. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే అనుమతులు లేకుండా స్కూల్ యాజమాన్యం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ప్రచార బ్యానర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసింది. దీనిపై స్పందించినశాఖ విద్యార్థి సంఘం దశలవారీగా నిరసనలు చేపట్టి, మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించింది.ఈ సందర్భంగా విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంజుల నరేంద్ర మాట్లాడుతూ, అనుమతులు లేకుండా బ్యానర్లు ఏర్పాటు చేయడం, ప్రభుత్వానికి పన్నులు చెల్లించకుండా ప్రచారం నిర్వహించడం, తల్లిదండ్రులను తప్పుదోవ పట్టించే విధంగా ప్రకటనలు చేయడం వంటి అంశాలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.దీనిపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ వెంటనే చర్యలు చేపట్టి, సిబ్బందితో కలిసి పట్టణంలోని అన్ని అనధికారిక బ్యానర్లు, ఫ్లెక్సీలను తొలగింపజేశారు.ఈ సందర్భంగా పిఎస్‌యు విద్యార్థి సంఘం తరఫున మున్సిపల్ కమిషనర్‌కు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే తల్లిదండ్రులు ఇలాంటి మోసపూరిత ప్రచారాలకు లోనుకాకుండా అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. రఘు మేడ్జి స్కూల్‌పై తగిన చర్యలు తీసుకునే వరకు తమ ఆందోళన కార్యక్రమాలు కొనసాగుతాయని విద్యార్థి సంఘం నేతలు స్పష్టం చేశారు.

# అసంపూర్తి భావన పనులకు 20 లక్షలు

### - ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి



**వెంకటగిరి ఏప్రిల్ 17 (మనస్సులో మాట ):** తిరుపతి జిల్లా వెంకటగిరి మండల రెవెన్యూ కార్యాలయాన్ని శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజనల్ అధికారి భాను ప్రకాష్ రెడ్డి అసంపూర్తిగా ఉన్న మండల కార్యాలయాన్ని పరిశీలించారు. గత ప్రభుత్వంలో శిథిలావస్థకు చేరుకున్న మండల కార్యాలయాన్ని ఆనాడు ఎమ్మెల్యే ఈనాడు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నూతన భవన నిర్మాణానికి 2022లో కోటి రూపాయల ఎస్టిమేషన్తో శంకుస్థాపన చేసి నిర్మాణాన్ని చేపట్టారు. ఆనాటి నుండి నేటికీ భవన నిర్మాణ బిల్లులు రాకపోవడంతో గుత్తిందారు నిర్మాణానికి తెచ్చిన అప్పులు తీర్చలేక అనే ఇబ్బందులు గురయ్యారు. ప్రభుత్వం ప్రకటించిన డబ్బులు సరిపోక పోవడంతో కాంట్రాక్టర్ అసంపూర్తిగా నిలిపేశారు. మండల కార్యాలయం అసంపూర్తిగా ఆగిపోయింది. మిగిలిన కిటికీలు తలుపులు ఫ్లోరింగ్ పనులను చేయడానికి జిల్లా కలెక్టర్ ఆదేశాలతో 20 లక్షలు మంజూరు చేస్తున్నామని ఆర్డిఓ బాను ప్రకాష్ రెడ్డి తెలిపారు. త్వరగా అసంపూర్తిగా ఉన్న భవనాన్ని పూర్తి చేసి వినియోగించుకోనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శిరీష, ఆర్ ఐ రాజేష్, సిబ్బంది ఉన్నారు.

# సర్వే నెంబర్ 650-2 లో అక్రమ నిర్మాణాలు వెంటనే తొలగించాలి

## - సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు




**ధర్మవరం ఏప్రిల్ 17 (మనసులో మాట)..** పట్టణంలో 650–2 సర్వే నంబర్ లో అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు తెలిపారు. అనంతరం ఇన్చార్జ్ ఆర్డీఓ సూర్యనారాయణ రెడ్డి కి, మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం మధు మాట్లాడుతూ ప్రభుత్వం ప్లంబర్స్ కార్మికుల కు కేటాయించిన రెండు ఎకరాల భూమిని కొంతమంది అన్యాక్రాంతం చేసి అక్కడ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు అని,కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని పేదల పేర్లు చెప్పుకొని ప్లంబర్స్ యూనియన్ వివిధ రాజకీయ పార్టీల నాయకులు కుమ్మక్కై ఆ ప్రభుత్వ భూమిని నిజమైన అర్హులైన ప్లంబర్లకు అందకుండా తమ బినామీ పేర్లతో అంతా నొక్కేశారు అని మండిపడ్డారు. వీరికి అప్పటి తాసిల్దార్ రమేష్ అవినీతి అక్రమార్కులకు పూర్తిగా సహకరించారు అని తెలిపారు.1996 లో ప్లంబర్స్ అంత ఒక యూనియన్ గా ఏర్పాటు చేసుకుని పట్టాల కోసం ప్రభుత్వానికి విన్నవించుకోగా కార్మికులకు పట్టాలని మంజూరు చేసింది అన్నారు. అయితే ఆ భూమి మాది అని పట్టణానికి చెందిన కొంతమంది వ్యక్తులు కోర్టును ఆశ్రయించడం తో అప్పటినుండి ఆ భూమి పెండింగ్లో పడుతూ వచ్చింది అని తెలిపారు. ప్లంబర్స్ యూనియన్ ముసుగులో అప్పటి అధికార పార్టీని అడ్డుపెట్టుకొని భూమి యజమానులను బెదిరించి మరోవైపు అసలైన ప్లంబర్స్ కార్మికులను కూడా తొక్కిపెట్టేసి యూనియన్ పేరు చెప్పుకొని ముగ్గురు వ్యక్తులు దాదాపు 30 నుంచి 35 పట్టాల వరకు దోచేశారు అని తెలిపారు. 2025 సంవత్సరంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు పోరాటాలు చేసిన ఫలితంగా అక్కడ నకిలీ పట్టాలు ఎవరైతే చేసుకున్నారో వారి పట్టాలను వెంటనే రద్దు చేయాలని కలెక్టర్ ,ధర్మవరం ఆర్డీవో ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది అన్నారు. ఆర్డీవో పట్టాలు రద్దు చేసిన తర్వాత కూడా ఆ భూమిలో అక్రమార్కులు ఇంకా భవనాలు నిర్మిస్తూనే ఉన్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఆ నిర్మాణాలు వెంటనే తొలగించి అర్హులైన కార్మికులు కి పట్టాలు ఇప్పించి న్యాయం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఆర్డీవో మున్సిపల్ కమీషనర్ కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, ఏఐటీయూసీ నాయకులు ఎర్రం శెట్టి రమణ, చేనేత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి, ప్లంబర్స్ కార్మిక సంఘం అధ్యక్ష,కార్యదర్శులు, గోవిందరాజు,అన్నం లక్ష్మీనారాయణ, రామసుబ్బయ్య, రామకృష్ణ, మసూద్, సురేంద్ర, ఓబులేసు, మహిళా సమాఖ్య లీడర్ లింగమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రక్షణే ప్రభుత్వ ప్రధాన బాధ్యత



**అనంతపురం, ఏప్రిల్ 17 (మనసులో మాట)..** రాయదుర్గం పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణమండపంలో మహిళలు, బాలికల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు డీఎస్పీ రవిబాబు సమక్షంలో సీఐ జయా నాయక్ సిబ్బందితో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, మెప్మా సిబ్బంది, అంగన్వాడీ, ఆశ వర్కర్లు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళలు, బాలికలు ఎలాంటి భయాందోళనలకు గురి కాకుండా ధైర్యంగా, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తించినా లేదా వేధింపులకు గురిచేసినా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, హోం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో మహిళల రక్షణ కోసం “శక్తి యాప్” ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ యాప్‌లో బటన్ నొక్కగానే పోలీసులు తక్షణమే సంఘటన స్థలానికి చేరుకుని బాధితులను రక్షిస్తారని వివరించారు. అలాగే మహిళలు వేధింపులకు గురైనప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందిస్తే నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మహిళా రక్షణ ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని తెలిపారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించిన కేంద్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవిబాబు, శక్తి టీం డీఎస్పీ మహబూబ్ బాషా పాల్గొన్నారు. మహిళా భద్రతను ప్రధాన కర్తవ్యంగా తీసుకుని పోలీసులు చర్యలు కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# తేజస్వీ సూర్య వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

## టీజేఎస్ మహిళా నేత అరికిల్ల స్రవంతి డిమాండ్ - తెలంగాణ బీజేపీ ఎంపీ లు నోరు తెరువాలి



కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో తెలంగాణ రాష్ట్రంపై అవగాహన లేకుండా తప్పుడు వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండనీయమని తెలంగాణ జన సమితి (టి.జే.ఎస్) మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికిల్ల స్రవంతి అన్నారు. కర్ణాటకకు చెందిన బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై చేసిన వ్యాఖ్యలు ప్రజల మనో భావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని విమర్శించారు.మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని,దానిపై అపోహలు కలిగించే విధంగా మాట్లాడటం బాధాకరమన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన అనేది తెలంగాణ ప్రజల దీర్ఘకాల పోరాట ఫలితమని గుర్తుచేశారు. అలాంటి చారిత్రాత్మక ఉద్యమాన్ని తక్కువ చేసి చూపే వ్యాఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు.అలాగే, పార్లమెంట్‌లో ఇటువంటి వ్యాఖ్యలు చేసినప్పటికీ వాటిని కేంద్రం ఖండించకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. గతంలో సుష్మా స్వరాజ్, ఎం. వెంకయ్య నాయుడు వంటి ప్రముఖులు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మద్దతు తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ స్ఫూర్తిని పరిగణలోకి తీసుకోకుండా ప్రస్తుత బీజేపీ నాయకులు వ్యవహరించడం సరైంది కాదన్నారు.ఈ అంశం తెలంగాణ బీజేపీ ఎంపీలు నోరు తెరవకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.డీలిమిటేషన్ అంశంపై స్పందిస్తూ, జనాభా ప్రాతిపదికన సీట్ల పునర్విభజన చిన్న రాష్ట్రాలకు అన్యాయం చేసే అవకాశం ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని రాష్ట్రాలకు సమాన న్యాయం జరిగే విధంగా కేంద్రం నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.తెలంగాణ గౌరవాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అరికిల్ల స్రవంతి కోరారు.



# చిత్తు కాయితాలు ఏరుకుని జీవించే వారికి గుర్తింపు కార్డులు

## - సహదేవయ్య

**వెంకటగిరి ఏప్రిల్ 17(మనస్సులో మాట) :** చిత్తు కాగితాలు ఏరుకుని జీవించే వారికి నవజీవన్ స్వచ్ఛంద సేవా సంస్థ కొత్త జీవితాన్నికి నాంది పలకనుంది. సమాజానికి దూరంగా ఉంటూ జీవన పోరాటంలో భాగంగా నిత్యం సాహిత్యాలు డబ్బాలు చెత్త ఏరుకునే జీవించే వారిని గుర్తించి సమాజంలో గౌరవప్రదంగా బ్రతకడానికి తమ వంతు కృషి చేస్తున్నామని నవజీవన్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు కాల్వపల్లి సహదేవయ్య శుక్రవారం మీడియా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తన కార్యాలయం నందు చెత్త కాగితాల పేర్కొనే వ్యక్తులను గుర్తించి వారికి సమాజం పట్ల అవగాహన కల్పించారు. ప్రభుత్వాలు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న ఈ కార్యక్రమాలకు నోచుకోకుండా అనేక కుటుంబాలు డబ్బాలు ఏరుకునే జీవిస్తున్నారని వారిని మా సమస్య ద్వారా గుర్తించి ఒక యాప్ ను ద్వారా వారి ఆధార్ కార్డు లింక్ చేసి గుర్తింపు కార్డులు అందజేస్తున్నామని తెలిపారు. ఈ గుర్తింపు కార్డు ద్వారా వారు భవిష్యత్తు వాళ్ల పిల్లలు భవిష్యత్తుకు చదువుకోవడానికి సమాజంలో అందరు లాగా వారికి ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు వర్తిస్తాయని పేర్కొన్నారు. మా చూస్తున్న సంస్థ ద్వారా 9 జిల్లాలను ఎన్నిక చేయడం జరిగిందని ఈ తొమ్మిది జిల్లాల్లో ఉన్న చెత్త కాగితాలు పేర్కొనే వారిని అన్ని రంగాల్లోనూ తమ పిల్లలు ముందుండే విధంగా ప్రోత్సహించి వారి ఎదుగుదలకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

# ఎండలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - డా.జిలాని



**వెంకటగిరి ఏప్రిల్ 17 (మనస్సులో మాట ):** వెంకటగిరి పట్టణంలోని ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ సిహెచ్సి నందు డాక్టర్ జిలాని ఎండాకాలంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ మే నెలలో ఎండలు అధిక ఉష్ణోగ్రత ఉండటంవల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బయటికి వెళ్లే ముందు గొడుగు లేక టోపీ తలకు వాడాలని సూచించారు. ఒక రోజుకు 15 గ్లాసులు నీళ్లు త్రాగాలని, పండ్ల రసాలు తీసుకోవడం వలన శరీరంలోని తేమశాతాన్ని కోల్పోకుండా వడదెబ్బ తగలకుండా ఉంటుందని సూచించారు. పెద్దలు పిల్లలు అత్యవసర పరిస్థితిలో తప్ప బయటకి వెళ్లరాదని తెలిపారు. వడదెబ్బ తగిలిన సూచన ఏమైనా శరీరంలో తెలిస్తే ప్రభుత్వ వైద్యశాలలో వారికి చికిత్స చేసి వడి దెబ్బ బారిన పడకుంటా చికిత్స చేస్తామని పేర్కొన్నారు.